వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 5 | ఎడిటర్ : తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి | జూన్ 2024 | వెల : రూ 10/-

## నారా చంద్రబాబు అనే నేను



- ఎపిలో చంద్రోదయం
- కొలువుదీరిన కొత్త ప్రభుత్వం
- సిఎంగా చంద్రబాబు ప్రమాణం
- పవన్ కళ్యాణ్, లోకేశ్ తదితరుల ప్రమాణం
- ప్రమాణం చేయించిన గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్
- హాజరైన ప్రధాని మోడీ,అమిత్ షా, గడ్కరీ తదితరులు
- కార్యక్రమంలో మార్మోగిన చంద్రబాబు, టిడిపి నినాదాలు

ప్రజా స్వేచ్ఛ-విజయవాడ,

ఆంధ్రప్రదేశ్‌లో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. గత ఎన్నికల్లో అతిపెద్ద విజయం సాధించిన కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. నూతన ముఖ్యమంత్రిగా తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేశారు. కృష్ణా జిల్లా కేసరపల్లిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ చంద్రబాబుతో ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయించారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం ఇది నాలుగోసారి. అనంతరం -మిగతా 2 లో





## గ్రూప్-1 మెయిన్స్ షెడ్యూల్ విడుదల

ప్రజా స్వేచ్ఛ- హైదరాబాద్,

గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షలకు సంబంధించిన షెడ్యూల్‌ను టీఎస్‌పీఎస్సీ విడుదల చేసింది. అక్టోబర్ 21వ తేదీ నుంచి 27 వరకు మెయిన్స్ పరీక్షలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. తెలుగు, ఉర్దూ, ఇంగ్లీష్ మీడియంలలో మెయిన్స్ పరీక్షలు నిర్వహించనున్నారు. ప్రతి పేపర్ మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు నిర్వహించనున్నారు. ఈ నెల 9వ తేదీన గ్రూప్ -1 ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహించిన సంగతి -మిగతా 2 లో



## తెలంగాణ టెట్ ఫలితాలు వెల్లడి

- విడుదల చేసిన సిఎం రేవంత్ రెడ్డి

ప్రజా స్వేచ్ఛ-హైదరాబాద్

తెలంగాణ టెట్ ఫలితాలు వెల్లడయ్యాయి. బుధవారం మధ్యాహ్నం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి టెట్ ఫలితాలను విడుదల చేశారు. టీజీ టెట్ 2024 ఫలితాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేశారు. టీజీ టెట్-2024 పేపర్-1కు 57,725 మంది అర్హత సాధించగా, పేపర్-2కు 51,443 మంది అర్హత సాధించారు. పేపర్-1లో 67.13శాతం.. పేపర్-2లో 34.18శాతం అర్హత సాధించారు. టెట్-2024లో అర్హత సాధించని దరఖాస్తుదారులకు వచ్చే టెట్ కు ఉచితంగా దరఖాస్తు చేసుకునే వెలుసుబాటు ప్రభుత్వం కల్పించింది. ఇక, టెట్-2024లో -మిగతా 2 లో


## పేదలు, వయానడ్ ప్రజలు.. వీరే నా దేవుళ్లు

- ప్రధానిలా తనని ఏ దేవుడు గైడ్ చెయ్యడం లేదు
- ఏఐసీసీ అగ్రనేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ

ప్రజా స్వేచ్ఛ-వయనాడ్,

2024 లోక్ సభ ఎన్నికల్లో కేరళలోని వయనాడ్ నియోజకవర్గం నుంచి గెలిపించినందుకు కేరళ ఓటర్లకు ఏఐసీసీ అగ్రనేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ కృతజ్ఞతలు చెప్పారు. కేరళలోని మలప్పురంలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో రాహుల్ గాంధీ ప్రసంగించారు. రాహుల్ గాంధీ వయనాడ్ నుంచే కాకుండా ఉత్తర్ ప్రదేశ్ లోని రాయ్ బరేలి నుంచి పోటీ చేసి విజయం సాధించారు. దీంతో అతను వయనాడ్ లేదా రాయ్‌బరేలిలో ఒక స్థానాన్ని వదులుకోవాల్సి -మిగతా 2 లో






## తెలంగాణకు భారీ వర్షసూచన

-పలు జిల్లాల్లో ఈదురుగాలులతో వానలు

హైదరాబాద్,
తెలంగాణకు హైదరాబాద్ వాతావరణ శాఖ రెయిన్ అలర్ట్ ప్రకటించింది . పలు జిల్లాలకు భారీ వర్షాల హెచ్చరికలు -మిగతా 2 లో



## గ్రూపులంటూ తిరిగితే తోకలు కత్తిరిస్తాం

- పని లో పోటీ పాడుదాం కూర్చునే సీటులో కాదు
- దేవాదులతో ప్రతీ గ్రామానికి సాగు నీరు అందిస్తా
- స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

ప్రజా స్వేచ్ఛ-మడికొండ,

మడికొండ సత్య సాయి కన్వెన్షన్ హాల్లో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధ్యక్షతన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. వరంగల్ పార్లమెంట్ ఎన్నికలలో భారీ మెజారిటీతో విజయం సాధించిన డాక్టర్ -మిగతా 2 లో

## మంత్రిగా జనసేనాని పవన్ కళ్యాణ్

-పవన్ పేరు పిలవగానే నినాదాలు
-ప్రమాణం అనంతరం అన్న చిరుకు పాదాభివందనం



విజయవాడ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రమాణం చేయించారు. కొణిదెల పవన్ కళ్యాణ్ అనే నేను అంటూ ప్రమాణం చేస్తుంటే... సభా ప్రాంగణం ఒక్కసారిగా దద్దరిల్లింది. సభకు వచ్చిన వారంతా -మిగతా 2 లో



## ఢిల్లీలో నీటి ట్యాంకర్ల మాఫియా

-అధికారుల అలసత్వపై సుప్రీం ఆగ్రహం

ప్రజా స్వేచ్ఛ-న్యూఢిల్లీ

ఓదేశ రాజధాని నగరం దిల్లీ నీటి సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ప్రజలు నీటి కోసం ట్యాంకర్లపై ఆధారపడిన దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి. ఈ ట్యాంకర్ మాఫియా కట్టడికి, నీటి వృథాను అరికట్టడానికి ఆప్ నేతృత్వంలోని దిల్లీ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటోందని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. హిమాచల్ ప్రదేశ్ నుంచి మిగులుజలాలు విడుదల -మిగతా 2 లో

# నారా చంద్రబాబు అనే నేను

(మొదటి తరువాయి)

మంత్రులతో గవర్నర్ ప్రమాణ స్వీకారం చేయించారు. చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేస్తున్న సమయంలో సభా ప్రాంగణం జై చంద్రన్న నినాదాలతో మార్మోగిపోయింది. తెదేపా నేతలు, కార్యకర్తలు తమ స్థానాల్లోనే నిలుచుని చప్పట్లతో అభినందనలు పలికారు. ప్రమాణ స్వీకారం అనంతరం ప్రధాని మోదీతో పాటు వేదికపై ఉన్న పలువురు అతిథులు చంద్రబాబుకు శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమానికి మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, కేంద్ర మంత్రులు అమిత్‌షా, జేపీ నడ్డా, నితిన్ గడ్కరీ, రామ్మోహన్‌నాయుడు, చిరాగ్ పాసవాన్‌తో పురంధేశ్వరి, మహారాష్ట్ర సిఎం ఏక్‌నాథ్ షిండే, మాజీ గవర్నర్ తమిళిసై, మాజీ సిఎం పన్నీరు సెల్వం తదితరులు కూడా హాజరయ్యారు. పాటు వివిధ పార్టీలకు చెందిన పలువురు జాతీయ నాయకులు హాజరయ్యారు. సినీ ప్రముఖులు చిరంజీవి, రజనీకాంత్ దంపతులు, రామ్‌చరణ్ తదితరులు వచ్చారు. చంద్రబాబు నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో పాటు జనసేన అధినేత పవన్ కల్యాణ్, తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ మంత్రులుగా ప్రమాణం చేశారు. చంద్రబాబుతో పాటు మరో 24 మంది చేత గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రమాణం చేయించారు. మంత్రివర్గ కూర్పులో భాగంగా జనసేన నుంచి ముగ్గురు, భాజపా నుంచి ఒకరిని మంత్రివర్గంలోకి తీసుకున్నారు. సీనియర్లకు, యువతకు మధ్య సమతూకం పాటిస్తూ మంత్రివర్గాన్ని




రూపొందించారు. ఇందులో 17 మంది కొత్తవారే కావడం గమనార్హం. ముగ్గురు మహిళలకు చోటు లభించింది. బీసీలు ఎనిమిది మంది, ఎస్సీలు ఇద్దరు, ఎస్టీ ఒకరు, ముస్లిం మైనారిటీల నుంచి ఒకరికి, వైశ్యుల నుంచి ఒకరికి అవకాశం దక్కింది. నలుగురు కాపులు, నలుగురు కమ్మ, ముగ్గురు రెడ్లకు అవకాశమిచ్చారు. తెదేపా నుంచి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ మంత్రివర్గంలో చేరారు. జనసేన నుంచి పవన్ కల్యాణ్, నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ మంత్రివర్గంలో చోటు దక్కించు కున్నారు. భాజపా నుంచి సత్యకుమార్ యాదవ్‌కు అవకాశం దక్కింది. ప్రమాణ స్వీకారం చేసిన వారిలో... పవన్ కల్యాణ్ (జనసేన), నారా లోకేశ్ (తెదేపా), అచ్చెన్నాయుడు (తెదేపా),కొల్లు రవీంద్ర (తెదేపా), . నాదెండ్ల మనోహర్ (జనసేన),పి. నారాయణ (తెదేపా), వంగలపూడి అనిత (తెదేపా), సత్యకుమార్ యాదవ్ (భాజపా),నిమ్మల రామానాయుడు (తెదేపా), ఎన్.ఎమ్.డి ఫరూక్ (తెదేపా), ఆనం రామనారాయణరెడ్డి (తెదేపా), పయ్యావుల కేశవ్ (తెదేపా), అనగాని సత్యప్రసాద్ (తెదేపా),కొలుసు పార్థసారథి (తెదేపా), డోలా బాలవీరాంజనేయస్వామి (తెదేపా),గొట్టిపాటి రవి (తెదేపా), కందుల దుర్గేశ్ (జనసేన), గుమ్మిడి సంధ్యారాణి (తెదేపా), బీసీ జనార్దన్‌రెడ్డి (తెదేపా), టీజీ భరత్ (తెదేపా),ఎస్.సవిత (తెదేపా), వాసంశెట్టి సుభాష్ (తెదేపా), కొండపల్లి శ్రీనివాస్ (తెదేపా), మందిపల్లి రామ్‌ప్రసాద్ రెడ్డి (తెదేపా) ఉన్నారు. ప్రమాణం చేసిన వారంతా తెలుగులోనే దైవసాక్షిగా ప్రమాణాం చేశారు. ఎన్ఎండి ఫరూక్ తెలుగులోనే అల్లా సాక్షిగా ప్రమాణం చేశారు. టిజి భరత్ ఇంగ్లీషులో ప్రమాణం చేశారు. ప్రమాణస్వీకారం అనంతరం ఒక్కొక్కరే ప్రధాని మోడీ, సిఎం చంద్రబాబు, ఇతర పెద్దలకు అభివాదం చేశారు. చంద్రబాబు పలువురిని మోడీకి పరిచయం చేశారు. పవన్ కళ్యాణ్ వేదికపై అందరికి అభివాదం చేసి, తన అన్న చిరంజీవికి మాత్రం పాదాభివందనం చేశారు. కార్యక్రమం ముగిసేంతవరకు

# పేదలు, వయానడ్ ప్రజలు.. వీరే నా దేవుళ్లు

(మొదటి తరువాయి)

ఉంటుంది. అయితే ఆ విషయంపై రాహుల్ గాంధీ స్పందించారు. తన డైలమాలో ఉన్నానని.. వయనాడ్, రాయ్ బరేలిలో ఏ నియోజకవర్గాన్ని వదులుకోవాలో తనకు తప్ప అందరికీ తెలుసని అన్నారు. తను తీసుకునే నిర్ణయంతో రెండు నియోజకవర్గాల ప్రజలు సంతోషంగా ఉండటమే తనకు కావాలని తెలిపారు. ఇక ప్రధాని మోదీపై తనదైన శైలిలో విమర్శలు గుప్పించారు కాంగ్రెస్ అగ్రనేత. తాను దురదృష్టవశాత్తు మోదీలా కాకుండా మనిషిని అని.. ప్రధానిలా తనని ఏ దేవుడు గైడ్ చెయ్యడం లేదని అన్నారు. తనకు దేశంలోని పేదలు, వయనాడ్ ప్రజలు దేవుళ్లని తెలిపారు. అందుకే తాను వయనాడ్ ప్రజలకు కట్టుబడి ఉంటానన్నారు. ఇక అయోధ్య, ఉత్తరప్రదేశ్ లో బీజేపీ ఓటమి గురించి రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. భారతదేశం ఆత్మను, ప్రజల ఆలోచనలపై దాడి చేయడం వల్లే బీజేపీ ఓటమి పాలయ్యిందని అన్నారు. మన రాజ్యాంగంలో భారతదేశాన్ని రాష్ట్రాల యూనియన్ అంటారన్నారు రాహుల్. రాష్ట్రాలు, భాషలు, చరిత్ర, సంస్కృతి, మతం, సంప్రదాయాల కలయిక భారతదేశం అని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. కాగా ఇటీవలి ముగిసిన ఎన్నికల్లో రాహుల్ గాంధీ వయనాడ్ నుంచి పోటీ చేసి తన సమీప సీపీఐ అభ్యర్థి అన్నీ రాజాపై 3 లక్షల 64 వేల పైచిలుకు ఓట్ల మెజారిటీతో ఘనవిజయం సాధించారు. 2019 ఎన్నికల్లో రాహుల్ గాంధా వయనాడ్ నుంచి పోటీ చేసి 4.3 లక్షల రికార్డు స్థాయి మెజార్టీతో విజయం సాధించారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ మెజారిటీపై గాంధీ మాట్లాడారు. కేంద్రంలో ఏర్పడుతున్న ప్రభుత్వం వికలాంగ ప్రభుత్వం అని, ప్రతిపక్షాలు బీజేపీని చావుదెబ్బ కొట్టాయని అన్నారు. ప్రధాని మోదీ తన వైఖరి మార్చుకోవాల్సి ఆవశ్యకత ఏర్పడిందన్నారు. ప్రతిపక్షాలుగా తాము ప్రజల బాగు కోసం నిరంతరం పోరాడుతూనే ఉంటామన్నారు.

# గ్రూపులంటూ తిరిగితే తోకలు కత్తిరిస్తాం

(మొదటి తరువాయి)

కడియం కావ్య పరిచయ, ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో రాష్ట్ర అటవీ , దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. అభివృద్ధిలో అగ్రగామిగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం ఉండాలన్నారు. ఇప్పుడు నా బాధ్యత పెరిగిందని, నియోజకవర్గంలో గ్రూపులు లేవన్నారు. ఎవరైనా గ్రూపులు అని తిరిగితే తోకలు కత్తిరించడం ఖాయమని ఆయన వ్యాఖ్యానించారు. పని లో పోటీ పాడుదాం%ా% కూర్చునే సీటులో కాదని, దేవాదుల ప్రాజెక్టు తో నియోజకవర్గంలో ప్రతీ గ్రామానికి సాగు నీరు అందించె బాధ్యత నాది అని ఆయన వ్యాఖ్యానించారు. అంతేకాకుండా..స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో విద్యా, వైద్యంలో చాలా వెనక బడి ఉన్నాం. విద్యా, వైద్యంలో అన్ని రకాల అభివృద్ధికి త్వరలోనే శ్రీకారం చుట్టాలి. నియోజకవర్గంలో పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత ఉంది. నా ఎజెండా అభివృద్ధి, విద్యా, వైద్యం, ప్రతీ ఎకరాకు సాగు నీరు అందించడం. నియోజకవర్గ ప్రజలు నన్ను అర్థం చేసుకోవాలని ఆయన అన్నారు. అనంతరం.. ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. నాకు భారీ మెజారిటీతో విజయాన్ని అందించిన కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఎవరికీ వారే అభ్యర్థిగా భావించి నా కోసం కష్ట పడ్డారని, నా గెలువుకు కృషి చేసిన ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉంటు మీ అందరి కష్టసుఖలలో పాలు పంచుకుంటానని ఆమె అన్నారు. మీ అందరి ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని, రాబోయే రోజుల్లో మంచి రోజులు రానున్నాయని, ఎంపీ ఎన్నికలతో అయిపోలేదు స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ జెండా ఎగురావేయాలని ఆమె అన్నారు. నా తండ్రి కడియం శ్రీహరి పేరు నిలబెట్టే విధంగా పని చేస్తానన్నారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. 'డాక్టర్ కడియం కావ్య గెలుపుకు కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు. కడియం శ్రీహరి వ్యక్తిత్వం గొప్పది. కడియం శ్రీహరి గొప్ప పరిపాలన అనుభవం ఉన్నది, అవినీతి రహితమైన పాలన అందించే వ్యక్తి కడియం శ్రీహరి. స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా ఇదే క్రమశిక్షణతో పని చేయాలి. కాంగ్రెస్ పార్టీలో ప్రతీ ఒక్కరికీ సమూచిత స్థానం దక్కుతుంది. కార్యకర్తలు ఓపికగా ఉండాలి. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలి. ఇందిరమ్మ కమిటీల ఆధ్వర్యంలో నిష్పాక్షపాతంగా, అవినీతి రహితంగా అర్హులైన వారికే సంక్షేమ పథకాలు అందాలి. దానికోసం సమన్వయంతో పని చేయాల్సిన బాధ్యత ఉంది. తండ్రికి తగ్గ తనయగా పేరు తెచ్చుకోవాలి. రాబోయే రోజులల్లో మంచి రాజకీయ భవిష్యత్ ఉంది. వరంగల్ పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గలను సమ దృష్టితో చూడాలి.

# ఢిల్లీలో నీటి ట్యాంకర్ల మాఫియా

(మొదటి తరువాయి)

కోరుతూ అరవింద్ కేజీ్రవాల్ ప్రభుత్వం చేసిన అభ్యర్థన నేపథ్యంలో అత్యున్నత న్యాయస్థానం స్పందించింది. ట్యాంకర్ మాఫియా విస్తృతంగా కనిపిస్తోంది. ఆ నీటినంతా ఆ మాఫియా మింగేసింది. నీరు వృథా అవుతోంది. దానిపై మీరు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు. హిమాచల్ ప్రదేశ్ నుంచి వస్తోన్న నీరు ఎటుపోతోంది? ప్రజలు బాధపడుతున్నారు. మీడియాలో ఆ దృశ్యాలను మేం చూస్తున్నాం. వేసవిలో నీటి ఎద్దడి పదేపదే ఎదురవుతుంటే.. వృథాను అరికట్టడానికి ఎలాంటి చర్యలు తీసుకున్నారు?' అని ప్రశ్నించింది. కోర్టుముందు ఎందుకు అసత్య ప్రకటనలు చేస్తున్నారంటూ అసహనం వ్యక్తం చేసింది. ప్రభుత్వం చర్యలు తీసుకోలేకపోతే.. ఆ పని పోలీసులకు అప్పగిస్తామని వ్యాఖ్యానించింది. దీనిపై దిల్లీ తరఫు న్యాయవాది కోర్టులో తన వాదన వినిపించారు. నీటి వృథా కట్టడికి తీసుకుంటున్న చర్యలను వెల్లడించిన ఆయన.. వాటిపై ఒక అఫిడవిట్ దాఖలు చేస్తామని చెప్పారు. ఆ దిశగా వెంటనే నివేదికను సమర్పించాలని కోర్టు ఆదేశించింది. తప్పుడు ప్రకటనలు చేస్తున్నారంటూ ఈ సందర్భంగా హిమాచల్ ప్రభుత్వాన్ని కూడా మందలించింది.

# గ్రూప్-1 మెయిన్స్ షెడ్యూల్ విడుదల

(మొదటి తరువాయి)

తెలిసిందే. త్వరలోనే ఫలితాలను విడుదల చేయనున్నారు. మెయిన్స్ పరీక్షల షెడ్యూల్ ఇలావుంది.

- అక్టోబర్ 21 జనరల్ ఇంగ్లీష్(క్వాలిఫయింగ్ టెస్ట్)
- అక్టోబర్ 22 పేపర్ 1(జనరల్ ఎస్సే)
- అక్టోబర్ 23 పేపర్ 2(హిస్టరీ, కల్చర్ అండ్ జియోగ్రఫీ)
- అక్టోబర్ 24 పేపర్ 2 (ఇండియన్ సొసైటీ, రాజ్యాంగం అండ్ గవర్నెన్స్)
- అక్టోబర్ 25 పేపర్ 4(ఎకానమి అండ్ డెవలప్‌మెంట్)
- అక్టోబర్ 26 పేపర్ 5(సైన్స్ అండ్ టెక్నాలజీ అండ్ డాటా ఇంటర్‌ప్రిటేషన్)
- అక్టోబర్ 27 పేపర్ 6(తెలంగాణ మూవ్‌మెంట్ అండ్ స్టేట్ ఫార్మేషన్)ద

# తెలంగాణకు భారీ వర్షసూచన

(మొదటి తరువాయి)

జారీ చేసింది. రాష్ట్రంలో ఈ రోజు నుంచి మూన్ సున్ సీజన్ ప్రారంభం కానుంది. కొమరం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ, సిద్దిపేట, సంగారెడ్డి, మెదక్, మహబూబ్ నగర్ జిల్లాలలో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఇక ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. రాష్ట్రంలో గురువారం కూడా పలు జిల్లాలో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్?, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, ఉమ్మడి వరంగల్?, సిద్దిపేట, రంగారెడ్డి, మేడ్చల్ మల్గాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలో వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ రెండు రోజులు గాలుల వేగం 30 నుంచి 40 కిలోమీటర్ల వరకు ఉంటుందని పేర్కొంది. లోతట్టు ప్రాంతాలు మునిగిపోయే అవకాశం ఉంటుందని అప్రమత్తం చేసింది. పలు ప్రాంతాల్లో ట్రాఫిక్?కు అంతరాయం కలిగే అవకాశం ఉందని సూచించింది.

# తెలంగాణ టెట్ ఫలితాలు వెల్లడి

(మొదటి తరువాయి)

అర్హత సాధించిన వారికి ఒకసారి ఉచితంగా డిఎస్సికి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించింది. కాగా, గత మార్చి 15వ తేదీన టిజిటెట్ 2024 నోటిఫికేషన్ వెలువడగా.. పేపర్-1కు 99,958 మంది, పేపర్-2కు 1,86,423 మంది దరఖాస్తు చేసుకున్నారు. మే 20వ తేదీన ప్రారంభమైన టెట్ పరీక్షలు జూన్ 2వ తేదీతో ముగిశాయి. పేపర్-1కి 86.03 శాతం మంది, పేపర్-2కి 82.58 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు.పేపర్-1లో 67.13 శాతం మంది, పేపర్-2 లో 34.18 శాతం మంది అర్హత సాధించారు. పేపర్-1లో మొత్తం 85,996 మంది పరీక్ష రాయగా 57,725 మంది క్వాల్గి÷ అయ్యారు. పేపర్-2కు మొత్తం 1,50,491 మంది పరీక్ష రాయగా.. కేవలం 51,443 మంది మాత్రమే అర్హత సాధించారు. అభ్యర్థులు ఫలితాల కోసం వెబ్‌సైట్‌ను సందర్శించాలని అధికారులు సూచించారు. గత ఏడాది జరిగిన టెట్ పరీక్షలతో పోలిస్తే ఈ ఏడాది పేపర్-1లో ఉత్తీర్ణత శాతం 30.24 శాతం, పేపర్-2లో ఉత్తీర్ణత శాతం 18.88 శాతం పెరిగిందని వెల్లడించారు. అయితే టెట్ దరఖాస్తుదారులకు రాష్ట్ర ప్రభుత్వం ఉపశమనం కల్పించింది. సారి టెట్ అర్హత సాధించనివారు వచ్చే టెట్‌కు ఉచితంగా దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. అదేవిధంగా టెట్‌లో అర్హత సాధించిన వాళ్లు డీఎస్సీకి ఎలాంటి ఫీజులేకుండా ఉచితంగా దరఖాస్తు చేసుకునే అవకాశం ఇచ్చింది. ఎన్నికల కోడ్ కారణంగా టెట్-2024 ఫీజును తగ్గించలేకపోయామని ప్రభుత్వం తెలిపింది. అందుకే తదుపరి టెట్, డీఎస్సీ దరఖాస్తుదారులకు ఉపశమనం కల్పించాలని నిర్ణయించినట్లు వెల్లడించింది.

# మంత్రిగా జనసేనాని పవన్ కళ్యాణ్

(మొదటి తరువాయి)

చప్పట్లతో స్వాగతం పలికారు. ప్రమాణం చేసిన తర్వాత మంత్రి పవన్ కల్యాణ్ తన అన్న చిరంజీవి కాళ్లకు దణ్ణం పెట్టారు. ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు. పవన్ కల్యాణ్ మొదటి సారిగా అసెంబ్లీలో అడుగు పెడుతున్నారు. సభలో అడుగుపెట్టీ పెట్టగానే మంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్నారు. 2008లో రాజకీయాల్లోకి వచ్చిన పవన్ కల్యాణ్... ముందు ప్రజారాజ్యం బాధ్యతలు చేపట్టారు. ఆ పార్టీ కాంగ్రెస్‌లో విలీనం అవ్వడంతో 2014లో జనసేన పేరుతో పార్టీ పెట్టి ప్రజా సేవ చేస్తున్నారు. 2014 ఎన్డీఏకు మద్దతు ఇచ్చిన పవన్ 2019లో ఒంటరిగా పోటీ చేసి ఓడిపోయారు. ఇప్పుడు మరోసారి కూటమితో కలిపి పోటీ చేశారు. పవన్ కల్యాణ్ గతంలో రెండు చోట్ల పోటీ చేసి ఓడిపోయారు. ఇప్పుడు మాత్రం ఒక్కచోట పిఠాపురం నుంచి పోటీ చేసి భారీ ఆధిక్యంతో విజయం సాధించారు. పవన్ కల్యాణ్ తర్వాత నారా లోకేష్ ప్రమాణం చేశారు. లోకేష్ ఇప్పటికే ఒకసారి మంత్రిగా పని చేసిన అనుభవం ఉంది. 2014లో నవ్యాంధ్రలో కొలవుదీరిన తొలి ప్రభుత్వంలో ఐటీ, గ్రామీణాభివృద్ధి శాఖ బాధ్యతలు చూసుకున్నారు . అప్పుడు ఎమ్మెల్సీగా ఉంటూ మంత్రి విధులు నిర్వహించారు. ఈసారీ మాత్రం మంగళగిరి నుంచి భారీ మెజార్టీతో విజయం సాధించి మంత్రిగా ప్రమాణం చేశారు.

# ఇన్ఫెక్షన్ ప్రమాదాల నివారణకు మెన్స్ట్రువల్ కప్







**-బాలవికాస ఆధ్వర్యంలో మహిళలకు ఉచితంగా మెన్స్ట్రువల్ కప్స్ పంపిణీ...**

ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి/వర్ధన్నపేట

టాక్సిస్ షాక్ సిండ్రోమ్ వంటిఓ బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్ ప్రమాదాల నుండి రక్షణ పొందేందుకు మెన్స్ట్రువల్ కప్స్ ఎంతగానో దోహదపడుతాయని బాలవికాస ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ వసంత అన్నారు.బుధవారం వర్ధన్నపేట కేంద్రంలోని బాలవికాస సెంటర్ లో మెన్స్ట్రువల్ హెల్త్ అండ్ మెన్స్ట్రువల్ కప్స్ పంపిణీ,వాడకం పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ సదస్సుకు ముఖ్య అతిధిగా బాలవికాస ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ వసంత హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెన్స్ట్రువల్ కప్స్ వినియోగం వల్ల పర్యావరణానికి,ప్రకృతికి ఎలాంటి హాని జరగకుండా ఉంటుందని,తద్వారా పర్యావరణాన్ని పరిరక్షించిన వారం అవుతామని తెలిపారు.బాలవికాస,అమెజాన్ సంస్థ సహకారంతో మెన్స్ట్రువల్ కప్స్ ను మహిళలకు,యువతులకు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.టాంపాన్,ఇతర న్యాప్కిన్ ల మాదిరి కాకుండా మెన్స్ట్రువల్ కప్ వాడకం కోసం ఎక్కువ ఖర్చు అయినప్పటికీ మహిళల ఆరోగ్యం దృష్ట్యా అమెజాన్ వారి సహకారంతో బాలవికాస వ్యవస్థాపకురాలు బాల థెరిసా జింగ్రాస్ ఈ మహా ఘట్టానికి శ్రీకారం చుట్టారని తెలిపారు.మెన్స్ట్రువల్ కప్ అనేది ఋతుస్రావం సమయంలో స్త్రీలు వినియోగించే చిన్న సౌకర్యవంతమైన కప్పు,ఋతు రక్తాన్ని సేకరించేందుకు సిలికాన్ లేదా రబ్బర్ తో తయారు చేయబడిన ఈ కప్పు ఎక్కువ రక్తాన్ని పట్టుకునే సామర్థ్యాన్ని కలిగి ఉంటుందని అన్నారు. చాలా అభివృద్ధి చెందుతున్న దేశాలలో మహిళలు ఈ వినూత్న పరికరాన్ని వినియోగించేందుకు ఆసక్తి చూపుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏరియా కో ఆర్డినేటర్ పిట్టల రాణి,బాలవికాస ప్రతినిధులుఫాతిమా,అనురాధ,స్వాతి,చందన, వివిధ గ్రామాల మహిళలు,యువతులు తదితరులు పాల్గొన్నారు.




## నిమ్స్ లో కొమ్మిడి నరసింహ రెడ్డిని పరామర్శించిన గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



ప్రజా స్వేచ్ఛ ఆలేరు ఆర్సీ :

బుధవారం రోజు హైదారాబాద్ లోని నిమ్స్ (Nims హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న భువనగిరి మాజీ ఎమ్మెల్యే కొమ్మిడి నరసింహా రెడ్డిని ఆలేరు మాజీ ప్రభుత్వ విప్ మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ద

## 2024 -2025 విద్యా సంవత్సరం బడిబాట ప్రారంభోత్సవ కార్యక్రమం

**-పాల్గొన్న తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్**



ప్రజా స్వేచ్ఛ ఆలేరు ఆర్సీ :

యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలో బుధవారం రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాలల బడిబాట కార్యక్రమం, విద్యా సంవత్సర ప్రారంభోత్సవ వేడుకల సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆచార్య జయశంకర్ బడి బాట కార్యక్రమంలో పాల్గొని విద్యార్థిని, విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు మరియు స్కూల్ యూని ఫార్మ్స్ అందజేసిన తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్.

## కంచర్ల బలరాం పుట్టిన రోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ఎరుకల వెంకటేష్



ప్రజా స్వేచ్ఛఆలేరు ఆర్సీ :

బుధవారం రోజు ప్రభుత్వ విప్ మరియు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వ్యక్తి గత సహాయకులు కంచర్ల బలరాం పుట్టిన రోజు సందర్భంగా శాలువాతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్

# విద్యా వ్యవస్థ పై కరువైన పర్యవేక్షణ

**-బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్**

ప్రజా స్వేచ్ఛ ఆలేరు ఆర్సీ

బుధవారం రోజు నుండి పాఠశాలలు పునః ప్రారంభం అయిన సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలలో విద్యా బోధన పైన విద్యా వ్యవస్థలో కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించలేకపోవడంతో అటు ప్రభుత్వ పాఠశాలలో మరోవైపు ప్రైవేటు పాఠశాలల్లో యజమాన్యాలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి ముఖ్యంగా ప్రైవేటు పాఠశాలల్లో కనీస వసతులు లేకున్నా ఎల్కేజీ నుండి పదవ తరగతి వరకు ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తున్నారు. ప్రైవేటు పాఠశాలల్లో బోధనా సిబ్బందికి సరియైన విద్యా అర్హత లేకున్న తక్కువ జీతానికి పని చేయించుకుంటూ విద్యార్థుల తల్లిదండ్రులను ముక్కు



పిండి వేలకు వేలు వసూలు చేస్తున్నారు. ఒక్కొక్క పాఠశాలలో ఒక్కో విధమైన అకాడమీ పుస్తకాలు ఇష్టారాజ్యంగా వారికి నచ్చిన రేటుకు అమ్ముతున్నారు. చివరికి బెల్టు,స్కూల్ యూనిఫామ్, షూ మరియు సాక్సులు కూడా స్కూల్ యజమాన్యాలే అమ్ముతున్నాయి. ఏ ఒక్క ప్రైవేటు పాఠశాలలకు కనీసం విద్యార్థులు ఆడుకోవడానికి గ్రౌండ్స్ లేకపోవడం శోచనీయము. ఇప్పటికైనా ప్రభుత్వం కళు తెరిచి మండలానికి ఒక ఎంఈఓ ను నియమించి విద్య వ్యవస్థను గాడిలో పెట్టాల్సిందిగా తల్లిదండ్రులు కోరుకుంటున్నారు. ప్రభుత్వమె ఎంతసేపు ఉచిత పథకాలే అంటూ కాలం వెల్లదీస్తుంది. నేటి విద్యార్థులే రేపటి పౌరులు అన్నది ఒకప్పుడు కానీ ఈరోజులలో నేటి విద్యార్థులే నేటి పౌరులు వారి భవిష్యత్తు వెలగాలంటే విద్యా వ్యవస్థపై సరియైన అవగాహన ఉన్న అధికారులను నియమించినట్లయితే విద్యార్థుల భవిష్యత్తు బాగుంటుంది అంటున్న ఆత్మకూరు(ఎం)మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్.

# సిపిఎం జిల్లా రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

**-సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం**

ప్రజా స్వేచ్ఛ ఆలేరు ఆర్సీ :

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జూన్ 15 మరియు 16 తేదీలలో భువనగిరి పట్టణంలోని వైఎస్సార్ ఫంక్షన్ హాల్ లో జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు సిపిఎం జిల్లా రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం పిలుపునిచ్చారు. బుధవారం రోజున ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో జిల్లా తరగతుల కరపత్రాన్ని మండల కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించడం



జరిగింది.ఈ సందర్భంగా కల్లూరి మల్లేశం మాట్లాడుతూ దేశంలో మతోన్మాదం పెట్రేగిపోతుందని, ప్రజా సమస్యలు పేరుకుపోతున్నాయని ఈ తరుణంలో దేశంలో ,రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు మనం నిర్వహించాల్సిన పోరాటాలపై మరియు ఇతర అంశాలపై ఈ క్లాసులలో బోధించడం జరుగుతుందని తెలియజేశారు.ఈ క్లాసులకి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు , మండల కమిటీ సభ్యులు,శాఖా కార్యదర్శులు ,ప్రజా ప్రతినిధులు హాజరు అవుతున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం ,సిపిఎం సీనియర్ నాయకులు రచ్చ గోవర్ధన్, మండల కమిటీ సభ్యులు మల్లెల శ్రీశైలం, రాచమల్ల సత్తయ్య, సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు రమేష్ గౌడ్ పరామర్శ...

ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి/నల్లబెల్లి

నల్లబెల్లి మండలం శనిగరం గ్రామంలో వివిధ కారణాలతో ఇటీవల మృతి చెందిన మృతుల కుటుంబాలను గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ తెలంగాణా స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ పరామర్శించారు.అనారోగ్యంతో ఇటీవల మరణించిన కక్కేర్ల బుచ్చయ్య గౌడ్ ,గ్రామ బీఆర్ఎస్ నాయకులు కక్కేర్ల గోపి గౌడ్ కూతురు రేష్మ అనారోగ్యంతో మృతి చెందింది.మాజీ ఎంపీపీ కక్కేర్ల శ్రీనివాస్ గౌడ్,తాళ్లపెల్లి



సురేష్ గౌడ్, గిరగాని నర్సయ్య గౌడ్. లు కక్కేర్ల రాజు గౌడ్, సుమన్ గౌడ్ లను పరామర్శించడం జరిగింది. అదేవిధంగా మేడపల్లి కి చెందిన గండి నర్సయ్య గౌడ్ సతీమణి సంధ్యారాణి మొదటి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమం లో గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు గండి లింగయ్య గౌడ్, మాచర్ల ఐలుమల్లు గౌడ్, తాళ్లపెల్లి చంద్రమౌళి గౌడ్, శ్రీనివాస్ గౌడ్, శ్రీహరి గౌడ్, గిరి గౌడ్,పొగాకు రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




Printed, published and Owned by Tarigoppula Mahender, Printers Karshak Art Printers,Hyderabad
and Published by office 2-6-376, Jaipuri Colony, Nagole Village, Uppal Mandal, District Ranga Reddy,Post GSI, 500068-Telangana
RNI No. APTEL/2012/46853. E Mail. ID: prajaswecha@gmail.com, Web Site, www.prajaswecha.com cell 9381910611,7989289492

# మండల కేంద్రంలో ట్రాన్స్ఫార్మర్ రిపేరింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

**-ఎండి.జహంగీర్ సిపిఎం జిల్లా కార్యదర్శి డిమాండ్**

ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని 37 గ్రామపంచాయతీ లతో జిల్లాలోనే అతిపెద్ద మండలంగా ఉండడంతోపాటు విద్యుత్,వ్యవసాయ మోటర్లపై ఆధారపడి వ్యవసాయాన్ని కొనసాగిస్తున్న మండల రైతాంగానికి ట్రాన్స్ఫార్మర్ రిపేరింగ్ కేంద్రం మండల కేంద్రంలోఅందుబాటులో లేక భువనగిరి జిల్లా కేంద్రంతో పాటు రామన్నపేటకు ట్రాన్స్ఫార్మర్లను తీసుకెళ్లడానికి రైతాంగం తీవ్రంగా ఇబ్బందులు పడుతుందని వేలాది రూపాయల అదనపు భారాన్ని భరించాల్సి వస్తుందని వెంటనే వలిగొండలో స్థానిక సబ్స్టేషన్ యందు ట్రాన్స్ఫార్మర్ రిపేరింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ డిమాండ్ చేశారు.బుధవారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మండల తహసిల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎం ట్రాన్స్ఫార్మర్ రిపేరింగ్ కేంద్రం కోసం డిమాండ్ చేస్తూ ఆందోళన కార్యక్రమాలు నిర్వహించిందని గత ప్రభుత్వాలు ఏమాత్రం స్పందించలేదని వెంటనే రాష్ట్రంలో అధికారంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే



స్పందించి వలిగొండ మండల కేంద్రంలో గల సబ్స్టేషన్ యందు ట్రాన్స్ఫార్మర్ రిపేరింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఈ ప్రాంత రైతులకు కలుగుతున్న ఇబ్బందులను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు అదేవిధంగా,పార్లమెంట్ ఎన్నికల్లోకాంగ్రెస్,బిజెపి పార్టీలు ప్రజలకిచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని రైతులు పండించిన దొడ్డు రకం వడ్లకు కూడా 500 రూపాయల బోనస్ ఇవ్వాలని,రైతు రుణమాఫీ వెంటనే చేయాలని డిమాండ్ చేశారు నూతన పెన్షన్లు,రేషన్ కార్డులు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు,జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య,మండల కార్యదర్శి సిర్పంగి స్వామిలు మాట్లాడుతూ మండల పరిధిలోని అనేక గ్రామాలకు లింక్ రోడ్లుగా ఉన్న గ్రామీణ రోడ్లు ధ్వంసమై ప్రజలను, ప్రయాణికులను ,రైతులను ఇబ్బందులకు, గురిచేస్తున్నాయన్నారు వెంటనే సుంకిశాల నుండి వెల్వర్తి వరకు, వెలువర్తి నుండి ఆరూరు వరకు, కెర్చిపల్లి నుండి పులిగిల్ల వరకు, గోకారం నుండి నెలపట్ల వరకు, అరూర్ నుండి తుర్కపల్లి వరకు ,బీటి రోడ్ల మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు అదే విధంగా ధర్మారెడ్డిపల్లి కాలువ వెంట ఉన్న కల్వర్టులను, తూములు పూర్తిగా ధ్వంసం అయ్యాయన్నారు నూతనకల్వర్టులు,తూములను నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు తుర్కపల్లి,సురేందర్,చీర్క శ్రీశైలం రెడ్డి,మండల కమిటీ సభ్యులు గాజులఆంజనేయులు, కందడిసత్తిరెడ్డి, మొగిలిపాక గోపాల్,వాకిటి వెంకట్ రెడ్డి,కొండే కిష్టయ్య,కర్ణ కంటి యాదయ్య,కవిడే సురేష్,దుబ్బ లింగం,భీమనబోయిన జంగయ్య,చీర్క మల్లారెడ్డి,దయ్యాల సత్యరాములు తదితరులు పాల్గొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్ట్ పిల్లలకు ప్రైవేట్ పాఠశాలలో ఉచిత విద్య కల్పించలని కలెక్టర్ కు వినతిపత్రం

**-టీఎంజేయు డిమాండ్**

ప్రజా స్వేచ్ఛ/ మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లాలో పత్రికల్లో మీడియా లో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్యను అందించాలని కోరుతూ బుధవారం తెలంగాణ మాల జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. స్పందించిన జిల్లా కలెక్టర్ జర్నలిస్టులకు న్యాయం చేస్తానని హామీ ఇస్తూ జిల్లా విద్యాధికారికి ఆదేశాలు జారీ చేశారు. అనంతరం డిఇఓ కూడ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా... తెలంగాణ మాల జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షులు చంద శ్రీనివాస్ మాట్లాడుతూ... మహబూబాబాద్ జిల్లా వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్యను అందించాలని డిమాండ్ చేశారు.. ఇందుకు ప్రైవేట్ పాఠశాల



యాజమాన్యం కూడా సహకరించాలని కోరారు. చాలా జిల్లాలలో జర్నలిస్టులకు ప్రైవేటు పాఠశాలలతో ఉచిత విద్య అవకాశం కల్పిస్తున్నప్పటికీ మహబూబాబాద్ జిల్లాలో మాత్రం అందుకు భిన్నంగా కొనసాగుతుందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగేజిల్లాలో ఉన్న ఎంపీ, ఎమ్మెల్యేలు కూడా జర్నలిస్టుల పక్షాన స్పందించి ప్రైవేట్ పాఠశాలలో ఫీజు రాయితీ కల్పించే విధంగా విద్యాశాఖ పై ఒత్తిడి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి సంవత్సరం జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాటలలో కార్పొరేట్ స్థాయిలో ఉచిత విద్య అందేలా రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల పక్షాన ప్రత్యేకమైన జీఓ తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మాల జర్నలిస్ట్ సంఘం యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బేతమల్ల సహదేవ్ ,జిల్లా గౌరవ అధ్యక్షులు బొడ్డు అశోక్, సంఘం నాయకులు కొప్పుల శ్రీనివాస్, గండమల్ల రోశయ్య, కమటం నాగేశ్వరరావు, కార్తీక్, లు పాల్గొన్నారు.

# హజ్ కమిటీ సభ్యులు షర్ఫోద్దీన్ ను సన్మానించిన మైనారిటీ నాయకులు షానూర్ బాబా



ప్రజా స్వేచ్ఛ,ఆలేరు ఆర్సీ :
యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలానికి చెందిన మహమ్మద్ షర్ఫుద్దీన్ కి ఇటీవల తెలంగాణ రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులుగా నియామకమైన సందర్భంగా బుధవారం రోజున ఆలేరులో మైనార్టీ డెవలప్మెంట్ కమిటీ ఆఫీషియల్ సభ్యులు, సీనియర్ జర్నలిస్ట్ మొహమ్మద్ షానూర్ బాబా వారిని శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.వారితోపాటు జహంగీర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలోని మీషన్ భగీరథ నల్లాల నమోదును ఆన్ లైన్లో చేస్తున్న పంచాయతీ కార్యదర్శులు





ప్రజా స్వేచ్ఛ ఆలేరు ఆర్సీ :
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలంలోని గ్రామాల్లో మీషన్ భగీరథ నీటిని వాడుతున్న కుటుంబాలను ఆన్ లైన్లో నమోదుచేస్తున్న గ్రామ పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పంచాయతీ సిబ్బంది. బుధవారం రోజు తిమ్మాపూరం గ్రామంలో మొబైల్ యాప్ ద్వారా గ్రామంలోని మీషన్ భగీరథ పథకం ద్వారా నీటి సప్లై అవుతున్న నల్లాలను ఆన్ లైన్లో నమోదు చేయాలని పైఅధికారుల అదేశానుసారం మొబైల్ ద్వారా నమోదు చేస్తున్న పంచాయతీ కార్యదర్శి ఉక్కుర్తి రమేష్, సిబ్బంది కోల మచ్చగిరి, దేవరాజు రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

# స్నేహితురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేసిన పదవ తరగతి మిత్రులు



ప్రజా స్వేచ్ఛ ఆలేరు ఆర్సీ :
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలో తమతో చదువుకున్న చిన్ననాటి మిత్రురాలు వేముల అలివేల కుమారుడైన దీక్షిత్ 8 సంవత్సరాల బాలుడు అనారోగ్య సమస్యతో కొన్ని రోజుల కిందట చనిపోవడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న 2009/10 బ్యాచ్ పదవ తరగతి మిత్రులందరూ కలిసి వారి కుటుంబానికి ఎలాగైనా అండగా ఉండాలని సంకల్పించుకొని చేయి చేయి కలిపి చేతనైనంత సహాయం చేయాలని నిర్ణయించుకొని ఎవరికి తోచినంత వారు ఇచ్చి డబ్బులను సమకూర్చి అలివేల కుటుంబానికి బుధవారం రోజున పదవ తరగతి బాల్య మిత్రులందరు కలసి 35,000 /- వేల రూపాయలు నగదును అలివేల కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్నేహితులు మల్లం నవీన్, జెట్ట నాగరాజు, విద్యాసాగర్, సురేష్, ప్రభాకర్ , రాజు, అనిల్, రాజు, కుమార్, విజయ, తదితరులు పాల్గొన్నారు.

# పరకాలలో ఉచిత యోగా శిక్షణ తరగతులు



ప్రజా స్వేచ్ఛ /పరకాల:
పరకాల పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ కళాశాల గ్రౌండ్స్ లో ఉచిత యోగా శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు ఉదయం 6 గంటల నుంచి ఏడు గంటల వరకు యోగా శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని, పరకాల పరిసర ప్రాంతాల్లోని ప్రజలు యోగ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని, యోగా ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని యోగ ట్రైనర్లు అన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య





-తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలి....
-ప్రయివేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు....
-ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి,ఎంపీ డా.కడియం కావ్య.....

**తరంగాలు ప్రతినిధి/స్టేషన్ ఘనపూర్**

మండలంలోని చాగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బడిబాట స్వాగత దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి,వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, జనగామ జిల్లా అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్బంగా విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్స్ అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ బడి ఈడూ పిల్లలందరిని బడి బాట పట్టించాలనీ, పిల్లలకు ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య బోధించడం జరుగుతుందన్నారు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం విద్యారంగానికి పెద్ద పీట వేస్తుందన్నారు.పాఠశాలలో మెరుగైన సౌకర్యాల కల్పనకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేశామని,త్వరలోనే ప్రభుత్వం విద్యా కమిషన్ ఏర్పాటు చేయబోతుందన్నారు.విద్యా రంగంలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టబోతున్నామన్నారు. విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా ఉధ్యాయులు చొరవ చూపాలని,ఆదిశగా విద్యార్థుల తల్లిదండ్రులకు భరోసా కల్పించాలాన్నారు.ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ఎంపీగా ఎన్నికైన తర్వాత మొదటి కార్యక్రమం బడి బాట కార్యక్రమంలో పాల్గొనడం చాలా అదృష్టంగా బావిస్తున్నానన్నారు. కడియం ఫౌండేషన్ ద్వారా బ్యాక్ టు స్కూల్ కార్యక్రమాన్ని నిర్వహించామని,ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందన్నారు.విద్యార్థుల పట్ల



ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు.కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను రూపొందుతున్నాయని,విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలన్నారు ఈ కార్యక్రమంలో డీఈఓ రాము, సిడిపిఓ ఫ్లోరెన్స్, ఎంపిడిఓ కృష్ణవేణి, ఏసిపి భీమ్ శర్మ, ఏఎంఓ శ్రీనివాస్, ఎమ్మార్వో వెంకటేష్, జడ్పిటిసి మారాపాక రవి, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఉపాధ్యాయులు, కార్యకర్తలు, గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకి పుస్తకాలు,నోట్ బుక్స్,యూనిఫామ్ అందజేసిన మున్సిపల్ చైర్మన్





**ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని మున్సిపల్ పరిధిలో ఉన్నటువంటి తంగడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ప్రాథమిక పాఠశాల,చిన్న కొండూరు రోడ్డు జిల్లా పరిషత్ హైస్కూల్, లింగోజిగూడెంలోని పాఠశాలను, సందర్శించారు పండుగ వాతావరణంలో పాఠశాలలోపునప్రారంభం చేసుకోవడం ,జరిగినది.ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పాల్గొన్నారు, వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినాయకత్వంలో ప్రభుత్వ పాఠశాలలో సెమీ రెసిడెన్షియల్ విధానాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుంది అని తెలియజేశారు. రెసిడెన్షియల్ పాఠశాల కంటే ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారు ఉన్నత స్థాయికి వెళుతున్నారు ప్రభుత్వంవిద్యారంగానికి పెద్దపీట వేస్తూ పాఠశాలలో అనేక మౌలికసదుపాయాలను కల్పిస్తూ విద్యార్థులకు ఉన్నత విద్యను అందించడం లక్ష్యంగా మంచి విద్యను బోధించడంజరుగుతుంది. ఉచితంగా,అందిస్తున్న విద్యను అభ్యసించి పై స్థాయికి వెళ్ళాలని కోరారు.ప్రతితల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించి వారు కూడా భాగస్వాములు అవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల,ప్రధానోపాధ్యాయులు,కౌన్సిలర్ శ్రీధర్ బాబు,బొడిగె బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## టెస్కాబ్ చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపిన...

-నరుకుడు వెంకటయ్య..



**ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి/వర్ధన్నపేట**

తెలంగాణ స్టేట్ కొ అపరేటివ్ ఆ పెక్స్ బ్యాంక్ (టెస్కాబ్) చైర్మన్ గా మార్నేని రవీందర్ రావు నియామకం అయిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య మార్నెని రవీందర్ రావు ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సంది మధుకర్ రెడ్డి,ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి కొండేటి మధుకర్, తదితరులు పాల్గొన్నారు.

## లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ మల్లన్నకి ఘన సన్మానం



**ప్రజా స్వేచ్ఛ ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా లంబాడి హక్కుల పోరాట సమితి కమిటీ ఆధ్వర్యంలో బుధవారం రోజు పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించిన తీన్మార్ మల్లన్నకి ఘనంగా సన్మానించి సేవాలాల్ మహారాజ్ యొక్క ఫోటోలు బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు ఒక సాధారణ నిరుపేద కుటుంబం నుంచి వచ్చి ఒక బీసీ నేతగా అంచలంచలుగా క్యూ న్యూస్ అనే ఒక యూట్యూబ్ ఛానల్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలో అన్యాయాన్ని పాలకుల అరాచకాలని ఎదిరిస్తూ తెలంగాణ రాష్ట్రంలో నిజాన్ని నిర్భయంగా ప్రజలకు కళ్ళకు కట్టినట్టుగా తెలియజేస్తూ, అన్యాయాన్ని అక్రమాలను ఎదిరీస్తూ ప్రశ్నించే గొంతుకగా పేరుగాంచి బుధవారం రోజు కాంగ్రెస్ పార్టీ తరఫున పట్టబద్దుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఘన విజయం సాధించడం జరిగింది. వారికి లంబాడ కుల పోరాట సమితి తరఫున ఘన సన్మానం చేయడం జరిగింది. భవిష్యత్తులో నిరుద్యోగుల సమస్యలపై సబండ వర్గ ప్రజల యొక్క ఆత్మ గౌరవాన్ని హక్కులను కాపాడాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్ మహిళా రాష్ట్ర అధ్యక్షులు భూక్యా సుశీల భాయ్, రాష్ట్ర నాయకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్రూం ఇళ్లను పరిశీలించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**ప్రజా స్వేచ్ఛ ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని డబుల్ బెడ్రూం ఇళ్లను ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సందర్శించారు. అక్కడి ప్రజలు డ్రైనేజీ సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న సమాచారంతో నిలిచి పోయిన నీటి కాలువలను పరిశీలించారు. కాలువ నీరు బయటకు వెళ్ళేందుకు వెంటనే చర్యలు తీసుకొని డబుల్ బెడ్రూం వద్ద నివసిస్తున్న ప్రజల సమస్యను పరిష్కరించాలని అక్కడి మున్సిపల్ కమిషనర్ కు ఎమ్మార్వో కు ఆదేశాలు ఇచ్చారు.

## సర్వే చేస్తున్న సిబ్బందికి ప్రజలు సహరించాలి...



**ప్రజా స్వేచ్ఛ/అడవిదేవులపల్లి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రతి ఇంటికి మిషన్ భగీరథ త్రాగు నీరు అందించాలనే లక్ష్యంతో అడవిదేవులపల్లి మండల పరిధిలోని వివిధ గ్రామాలలో నల్ల కనెక్షన్లపై సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో పి.కరుణాకర్ రావు, ఎం పి ఓ ఎండి మోహసిన్ బిన్ అహ్మద్ మండల పరిధిలోని వివిధ గ్రామ పంచాయితీలలో చేపట్టిన సర్వేల తీరును పరిశీలించారు. ఈ సర్వేతో ఏ ఇంటికి మిషన్ భగీరథ త్రాగు నీరు అందుతుంది, ఏ ఇంటికి గ్రామ పంచాయతీ త్రాగు నీరు అందుతుంది. ఇంకా ఎన్ని ఇళ్లకు మిషన్ భగీరథ త్రాగు నీరు అందించాలి అనేది స్పష్టంమవుతుందని అన్నారు. కనుక ఇట్టి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. అదేవిధంగా గ్రామాలలో సర్వే చేస్తున్న సిబ్బందికి ప్రజలు సహరించలని కోరారు.

# విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడితే ఉపేక్షించేది లేదు....

-అనుమతులు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి ...
-ఎన్.ఎస్.యు.ఐ. జనగామ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభి గౌడ్...

**ప్రజా స్వేచ్ఛ/జనగామ**

పాఠశాలలకు సరైన అనుమతులు లేకుండా విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడితే ఉపేక్షించేది లేదని ఎన్.ఎస్.యు.ఐ. జనగామ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభి గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి వైష్ణవి స్కూల్ ( శ్రీ చైతన్య ) అనే పేరుతో జనగామ విద్యార్థులను,తల్లిదండ్రులను మోసం చేస్తూ...పిల్లల భవిష్యత్తు తో ఆటలు ఆడుతుందన్నారు.ఇది మోసం చేసే పాఠశాల,అధిక ఫీజులు దండుకునే పాఠశాల అని గమనించి దీని పై ఎన్ ఎస్ యు ఐ స్థానిక అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.అదేవిధంగా వైష్ణవి పేరు మీద నడుస్తున్న పాఠశాలకు కూడా సరైన అనుమతులు లేవు అని అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.అయిన మళ్ళీ యజమానులు



వారి స్వార్థం కొరకు బ్రోచర్ లో శ్రీ చైతన్య అని పేరు పెట్టి, అధిక ఫీజుల తో కలిసి తల్లిదండ్రులను మాయమాటలు చెప్పి అడ్మిషన్ల పేరిట మోసం చేస్తున్నారు.అధికారులు చూసి చూడనట్లు యజమానులకు కొమ్ము కాస్తూ ..విద్యార్థుల భవిష్యత్తు తో ఆటలు ఆడుతున్నారని మండిపడ్డారు.లేని యెడల స్థానిక అధికారుల పై ఉన్నత అధికారులకు అన్ని ఆధారాలతో ఫిర్యాదు చేసి చట్ట రిత్యా,శాఖ పరమైన చర్యలు తీసుకునే విదంగా కార్యాచరణ రూపొందిస్తామని డిమాండ్ చేశారు.విద్యార్థుల తల్లిదండ్రులు మా మాటలు నమ్మండి ...వైష్ణవి ( శ్రీ చైతన్య ) పాఠశాల చేసే తప్పులకు, మోసాలకు మీ పిల్లలు ఇబ్బందులకు గురి అవుతున్నారు.కావున వారి కల్లబొల్లి మాటలకు లొంగకుండా మీ పిల్లలను గుర్తింపు పొందిన పాఠశాలలో చేర్పించాలన్నారు.మీకు మా విద్యార్థి సంఘాల నుండి ఎటువంటి సహాయం కావాలన్న మీకు మేము తోడుగా ఉంటామన్నారు.అనుమతి లేకుండా, విద్యార్థి తల్లిదండ్రులను మోసం చేస్తున్న పాఠశాల పై నిర్యంతర పోరాటం కొనసాగిస్తామన్నారు.ఇప్పటికైన అధికారులు స్పందించి తక్షణమే పాఠశాలపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# 15 సంవత్సరాలు నిండిన బస్సులు

**జగిత్యాల ప్రతినిధి ప్రజా స్వేచ్ఛ**
15 సంవత్సరాలు నిండిన స్కూల్ బస్సులు రోడ్డుపైకి ఎక్కకూడదని తక్షణమే వాటిని స్క్రాప్ చేయాలని జిల్లా రవాణా అధికారి వశిధర్ సూచించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో జిల్లా రవాణా శాఖ అధికారి వంశీధర్ ఆధ్వర్యంలో బుధవారం స్కూల్ బస్ కరస్పాండెంట్ లకు సూచనలు చేయడం జరిగింది. ఈసందర్భంగా డి టీ ఓ మాట్లాడుతూ ప్రతి స్కూల్ వాహనం నడిపే డ్రైవర్ కు మెడికల్ చేయించి ఉండాలన్నారు. ప్రతి బస్సులో నిబంధనలకు అనుగుణంగా అన్ని జిరాక్స్



పేపర్స్ , డ్రైవింగ్ లైసెన్స్ జతపరచి ఉండాలని ముఖ్యంగా డ్రైవర్ బస్సు నడిపేటప్పుడు సెల్ఫోన్ మాట్లాడకుండా చూడాలన్నారు. ప్రతి స్కూల్ వాహనంకి అటెండర్, ఆయా ఉండాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నడిపే స్కూల్ వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి వంశీధర్, ఎం వి ఐ రామారావు, ప్రైవేట్ స్కూల్ కరస్పాండెంట్లు గంగారెడ్డి, శ్రీధర్ రావు, జగన్మోహన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అర్బన్ సెంటర్ ను సందర్శించిన జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్



**జగిత్యాల ప్రతినిధి, ప్రజా స్వేచ్ఛ**
పిల్లలు జబ్బుల బారిన పడకుండా ఉండటానికి తల్లులు అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. బుధవారం మోతె వాడ హెల్త్ అర్బన్ సెంటర్ ను జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ సందర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై సిబ్బంది ఏవిధంగా పనిచేస్తున్నారని తెలుసుకోవడానికి హెల్త్ సెంటర్ ను సందర్శించడం జరిగిందని పేర్కొన్నారు. టీకాల ప్రోగ్రాం గురించి అందరూ తెలుసుకోవాలని అన్నారు. 14 రకాల వ్యాక్సినేషన్లు ఇవ్వడం జరుగుతుందని అన్ని రకాల వ్యాధులకు ప్రాణాంతక వ్యాధులకు వ్యాక్సిన్లు అందుబాటులో ఉన్నాయని వీటిని ఉపయోగించుకోవాలని అన్నారు.

# ప్రభుత్వ బడులను బలోపేతానికి ప్రభుత్వం చర్యలు.





-బడిబాట కార్యక్రమంలో విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్.

**జగిత్యాల ప్రతినిధి, ప్రజా స్వేచ్ఛ**
ప్రభుత్వ బడులను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వెల్లడించారు. జగిత్యాల జిల్లా పెగడపెల్లి మండలం కేంద్రంలోనీ స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ లో బుధవారం రోజున నిర్వహించిన బడి బాట కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ,జిల్లా కలెక్టర్ షేక్ యష్మీన్ భాష తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గీతాన్ని ఆలపించి అనంతరం స్కూల్ విద్యార్థులకు యునిఫామ్స్,బుక్స్ నీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విప్ అడ్లూరి మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని,ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మధ్యహ్నం భోజనంతో పాటు,టెక్స్ట్ బుక్స్,యునిఫామ్స్, స్కాలర్షిప్ అవకాశం కూడా ఉంటుందని, ఈ ఒక్కరోజులోనే సుమారు 40 వేల టెక్స్ట్ బుక్స్, 70 వేల వర్క్ బుక్స్,3 లక్షల 82 వేల నోట్ బుక్స్,62 వేల యూనిఫామ్స్ పంపిణీ చేయడం జరిగిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందనిఅన్నారు. నియోజక వర్గంలో ఉన్న ప్రతి పాఠశాలలో ఎటువంటి సమస్యలు ఉన్న వాటిని వెంటనే పరిష్కరిస్తామనీ ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, మండల అధికారులు,ప్రజాప్రతినిధులు, పాఠశాల యాజమాన్యం, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి సెంటర్ల ఆధ్వర్యంలో బడిబాట..




**జగిత్యాల ప్రతినిధి, ప్రజా స్వేచ్ఛ :**
జగిత్యాల మండలం పొలాస గ్రామంలో బుధవారం నాడు అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలు మాట్లాడుతూ ఫ్రీ స్కూల్ విద్య గురించి వివరించారు. అంగన్వాడి కేంద్రాల్లో ఆటపాటలతో విద్యాబోధన ఉంటుందని వివరించారు. అంతకుముందు అంగన్వాడి కేంద్రాల పరిధిలోని ఇళ్ళలోని పిల్లలను గుర్తించేందుకు డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించి ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లులతో పాటు గర్భిణులు, అంగన్వాడీ టీచర్లు మమత, ఉష ,ప్రభ ,శారద, గంగ లక్ష్మీ తదితరులతో పాటు అంగన్వాడి కేంద్రాల ఆయాలు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో బడిబాట చిన్నారులకు అక్షరాభ్యాసం.



**జగిత్యాల ప్రతినిధి ప్రజా స్వేచ్ఛ**
సారంగాపూర్ మండలంలోని రేచపెల్లి సెక్టర్ పరిధిలోని అంగన్వాడి కేంద్ర లలో ఐ సి డి ఎస్ సూపర్ వైజర్ శైలజ ఆధ్వర్యంలో బుధవారం అంగన్వాడి టీచర్లు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లచక్కపేట అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సూపర్వైజర్ శైలజ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించే ప్రీస్కూల్ కార్యక్రమాల పట్ల తల్లులకు పూర్తి అవగాహన కల్పించడం జరిగింది . అంగన్వాడీ కేంద్రాలలో పోషక విలువల తో కూడిన పౌష్టికాహారం అందించడం జరుగుతుంది అని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో ఆహ్లాదకరంగా ఆటపాటలతో చక్కని విద్యను అందించే అంగన్వాడీ కేంద్రాలలో 2.5 నుండి 5 సం " లోపు పిల్లలకు చేర్పించాలని కోరారు. చిన్నారులకు విద్యతో పాటు పౌష్టికాహారం అందిస్తాం అని తెలిపారు .ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు వెంకటరమణ, నరసమ్మ, ప్రాథమిక ప్రధానోపాధ్యాయులు వంశి , పాఠశాల టీచర్స్ డి లత, అంగన్వాడీ ఆయాలు ,తల్లులు, కిషోర్ బాలికలు,గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


## భోధి వ్రిక్ష ఒలింపియాడ్ స్కూల్ ను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి.




**కుత్బుల్లాపూర్ ప్రజా స్వేచ్ఛ** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130డివిజన్ సుభాష్ నగర్ లోని భోధి వ్రిక్ష ఒలింపియాడ్ స్కూల్ ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ సోమన్నా,శ్రీధర్ రెడ్డి, స్కూల్ మేనేజర్ నరేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ హరి కిరణ్ పటేల్, జనరల్ సెక్రటరీ ద్వారంపూడి నాగిరెడ్డి, కోశాది కారి విజయ భాస్కర్ రెడ్డి, మహిళ అధ్యక్షురాలు తులసి మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి





**ప్రజా స్వేచ్ఛ రిపోర్టర్ జూన్ 12 గంభీరావుపేట**
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం పెద్దమ్మ అటవీ ప్రాంతంలో బుధవారం రోజున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది స్థానికుల కథనం ప్రకారం బిక్నూర్ మండలం మల్లు పల్లి గ్రామానికి చెందిన షేక్ అబ్దుల్ ఎస్ డి చందా అనే ఇద్దరు యువకులు వేములవాడలో బయటి దేశం వెళ్లేందుకు ద్విచక్ర వాహనంపై ఇంటర్వ్యూ కోసం వస్తున్నారు పెద్దమ్మ అటవీ ప్రాంతంలో మూల మలుపు వద్ద డీసీఎం వ్యాన్ కింద పడి అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది అక్కడికి పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామ్మోహన్ తెలిపారు

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సమస్యలతో స్వాగతం

**నేరేడుచర్ల ప్రజా స్వేచ్ఛ**
ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు సమస్యలు స్వాగతం పలుకుతున్నాయని వాటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ( భారత్ ఖేత్ మజ్దూర్ యూనియన్ ( B K M U ) సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం నాడు ఆయన నేరేడుచర్లలోని సిపిఐ కార్యాలయం ప్రజా భవన్ నుంచి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో
దాదాపు 45 రోజుల తర్వాత బడి గంట మోగిందని, కాకపోతే విద్యార్థులకు అన్ని సమస్యలే స్వాగతం పలుకుతున్నాయని అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల పనులు ముందుకు సాగటం లేదని టీచర్ల పోస్టుల భర్తీపై దృష్టి సాధించాలని, గత ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పటికీ, టీచర్ పోస్టుల భర్తీలో నిర్లక్ష్యంగా వ్యవహరించిందని రిటైర్మెంట్ అయినఉపాధ్యాయ స్థానంలోకొత్త ఉపాధ్యాయులను నియమించక పోవడం వల్ల విద్యార్థులకు సబ్జెక్టులు




బోధించేవారు లేక ప్రైవేటు పాఠశాల పిల్లల కంటే చదువులో వెనుకబడి పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్కూళ్లలో పారిశుద్ధ్య నిర్వహణ ప్రశ్నార్థకంగా మారిందని జిల్లా వ్యాప్తంగా అనేక బాలిక పాఠశాలలో 500 మంది పైగా విద్యార్థినులు ఉన్నప్పటికీ ఒకే ఒక బాత్రూమ్ ఉండడం వల్ల ఆడపిల్లలు అనేక అవస్థలు పడుతున్నారని, మంచినీళ్లు తాగితే మూత్ర విసర్జన చేయాల్సి వస్తుందనే భయంతో మంచినీళ్లు కూడా తాగకుండా ఆడపిల్లలు అల్లాడుతున్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలని ఆయన అన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల భార%శీ%తో తల్లిదండ్రులు అల్లాడుతున్నారని ఫీజుల నియంత్రణలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని, నేటి ముఖ్యమంత్రి ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలకు స్కావెంజర్లను నియమిస్తామన్న హామీ అమలు కాలేదని ఆయన వాపోయారు. జిల్లాలోని అనేక స్కూళ్లలో గదులకు తలుపులు లేవని వర్షాలు వస్తే కురుస్తాయని తాగునీటి సౌకర్యం కూడా అనేక స్కూళ్లలో లేదని.... ఏకరూప దుస్తులు విద్యార్థులకువెంటనే సరఫరా చేయాలని ధనుంజయ నాయుడు తన ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య కౌన్సిలర్ పంగరెక్కస్వామి

**వలిగొండ జూన్ 12 ప్రజా స్వేచ్ఛ యాదాద్రి**
ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల గాంధీ నగర్ బోనగిరి పాఠశాల ప్రారంభోత్సవం సందర్భంగా విద్యార్థులను మరియు వారి తల్లిదండ్రులు పాఠశాలకు ఆహ్వానించి పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలకనైనది. ఈ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం తరగతులు నిర్వహించబడుచున్నాయి మన ఊరు మనబడి కింద పాఠశాల లో అన్ని వసతులు సమకూర్చడం జరిగింది కావున విద్యార్థులందరూ అధిక సంఖ్యలో ఈ పాఠశాలలో చేరి చదువుకోగలరని మరియు మీ వాడలో ఉన్న విద్యార్థులను కూడా ఈ పాఠశాలలో జాయిన్ చేయాలని కోరనైనది క్రమశిక్షణకు మారుపేరుగా అంకితభావంతో పనిచేసే టీచర్లు ఈ




పాఠశాలలో ఉన్నారు. పిల్లలు ఎక్కువ సంఖ్యలో చేరాలని తెలియజేయుచున్నాము బుధవారం రోజున నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో భాగంగా పాఠశాలను అందంగా అలంకరించి పిల్లలకు ఉత్సాహంగా ఉండేటట్లు పాఠశాలను తీర్చిదిద్దడం జరిగింది. ఈకార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్లు వ డిచర్ల లక్ష్మి కృష్ణ యాదవ్ ఈ పాఠశాలకు సంబంధించిన మరొక కౌన్సిలర్ పంగరెక్కస్వామి బీచ్ మహల్ల పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు భాస్కర్ మాజీ ఎంఈఓ రఘు వర్ధన్ సి ఆర్ పి ఎఫ్ అధ్యక్షులు వినోద్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ జిటిఏ సంఘ అధ్యక్షులు పాశం కృష్ణమూర్తి ఇతర ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొని పిల్లలు అధిక సంఖ్యలో పాఠశాలలో జాయిన్ కావాలని కోరనైనది

## టీచర్ల బదిలీలో ప్రమోషన్లలో పారదర్శకతను పాటించాలి

**-తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం**

**తొర్రూరు ప్రజా స్వేచ్ఛ జూన్ 12:-**



మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జంజిరాల నాగరాజు గుడిబోయిన గోపికృష్ణ లు సంయుక్తంగా మాట్లాడుతూ ఇప్పుడు జరుగుతున్న టీచర్ల ప్రమోషన్లు మరియు బదిలీలలో ప్రభుత్వం పారదర్శకతను పాటించి ఎవరికి నష్టం కలగకుండా చూడాలని ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు గారిని కోరడం జరిగింది.

## రైతులకు ఆయిల్ ఫామ్ సాగు పై అవగాహన సదస్సు



**ప్రజా స్వేచ్ఛ రావుపేట**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ జగిత్యాల లోహియా ఎడిబుల్ ఆయిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు జగిత్యాల జిల్లాలో చేపట్టడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో కరీంనగర్ నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ టి జీవన్ రెడ్డి గారు మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు కరీంనగర్ పార్లమెంట్ కో ఇంచార్జ్ శ్రీ గాంధీ రావు గారు ముఖ్య అతిథిగా పాల్గొని రైతులకు తన యొక్క అనుభవాన్ని ఆయిల్ ఫామ్ సాగు చేస్తే కలిగే లాభాలను వివరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ మరియు లోహియా ఏడబుల్ ప్రైవేట్ లిమిటెడ్ సంబంధిత శాఖల అధికారులు మరియు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## పాఠశాల ప్రారంభం రోజే పాఠ్యపుస్తకాలు యూనిఫామ్ పంపిణీ

**- హెచ్ఎం రాయిపెల్లి యాకయ్య**

**తొర్రూర్ ప్రజా స్వేచ్ఛ**




తొర్రూరు మండలంలోని కొమ్మనపల్లి ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు ప్రభుత్వం అందించే ప్రతి సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సెక్రెటరీ లెనిన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయి పెల్లి యాకయ్య అన్నారు. ఈరోజు పాఠశాల ప్రారంభం కాగానే పాఠశాలలోని విద్యార్థులకు ప్రభుత్వం నుంచి అందించే ఒక జత యూనిఫామ్ మరియు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పాఠశాలలో ఈ సంవత్సరం నుంచి ప్రీ ప్రైమరీ తరగతులను కూడా నిర్వహిస్తున్నారని ఇంగ్లీష్ మీడియం లోనే సుశిక్షితులైన ఉపాధ్యాయులచే బోధన జరుగుతుందని అదేవిధంగా ఈ పాఠశాలలో అవసరమైనటువంటి అన్ని మౌలిక వసతులను సమకూర్చడం జరిగిందని డిజిటల్ పద్ధతిలో బోధన ఉపయోగించుకోవాలని ఈ ఆవాస ప్రాంత తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చాట్ల దామోదర్ మాజీ సర్పంచ్ రమేష్,బీకు, దీప్లా అంగన్వాడి టీచర్ సునీత గమ్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రో.జయశంకర్ బడిబాట కార్యక్రమం పాల్గొన్న ఎం ఎల్ ఎ ప్రకాష్ గౌడ్



**రాజేంద్ర నగర్ ప్రజా స్వేచ్ఛ .**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకగా ప్రవేశపెట్టిన ప్రో. జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఎం ఎల్ ఎ ప్రకాష్ గౌడ్ శివరాంపల్లి ఉన్నత పాఠశాలలో పాఠశాల పునః ప్రారంభ కార్యక్రమం లో పాల్గొన్నారు,ఈ కార్యక్రమం సందర్బంగా అయన మాట్లాడుతు.. బడికి వెళ్లాల్సిన బాల్యం బందీగా మారకముందే బాల కార్మిక వ్యవస్థను నిర్మూలిద్దాం.. బాలలందరినీ భావిభారత పౌరులుగా తీర్చిదిద్దుదాం.. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన మనందరి బాధ్యత అన్నారు అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్స్ అందజేశారు కార్యక్రమం లో రాజేంద్రనగర్ కార్పొరేటర్ అర్చన జయప్రకాశ్, ఎం ఇ ఓ రాంరెడ్డి, స్కూల్ చేర్మెన్, స్కూల్ ఉపాధ్యాయులు ఉన్నారు

## అట్టహాసంగా నూతన విద్యా సంవత్సరాన్ని ప్రారంభించిన పాటిమీది గూడెం ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు

**గూడూరు -ప్రజాస్వేచ్ఛ**
గూడూరు మండలం పాటి మీది గూడెం నూతన విద్యా సంవత్సరాన్ని పురస్కరించుకొని నేడు పాఠశాలలు పున ప్రారంభం కావడంతో ఊరిలో ఉన్న పిల్లలను అట్టహాసంగా అంగరంగ వైభవంగా తల్లితండ్రుల సమక్షంలో బ్యాండ్ వాయిస్తూ పాఠశాలకు తీసుకొని వచ్చి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలకడం జరిగింది. అలా చేయడంతో పిల్లలలో నూతన ఉత్సవం ఏర్పడి పాఠశాలకు రావాలని ఆసక్తి పెరుగుతుందని తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు పార్టీ మీది గూడెంలో ఒక పండుగ వాతావరణాన్ని సృష్టించి ప్రభుత్వ పాఠశాలల గురించి వివరిస్తూ నూతన సంవత్సర విద్యా దినోత్సవాన్ని ఇలా జరుపుకోవడంతో బడి మానేసిన పిల్లలు కూడా బడికి వచ్చే విధంగా ఉత్సాహం కలుగుతుందని పాఠశాల హెడ్మాస్టర్ సుమలత మేడం అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వాంకుడోత్ గోపీనాథ్ మాట్లాడుతూ పిల్లలందరూ ఊరి ప్రభుత్వ



బడిలోనే చదువుకోవాలని ప్రభుత్వం పాఠశాల పున ప్రారంభం రోజునె పుస్తకాలను దుస్తువులను పంపిణీ చేశారని అమ్మ ఆదర్శ కమిటీలను ఏర్పాటుచేసి పాఠశాలలో టాయిలెట్స్, వాటర్ ఫెసిలిటీ, విద్యుతీకరణ మరియు అన్ని రకాల మైన రిపేర్లను చేసి సర్వం సిద్ధం చేశారని దానిని మనము ఒక బాధ్యతగా భావించి మన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చదివించి భవిష్యత్తులో ఉన్నతమైన బాటలు ఇప్పటినుండి వేయాలని అన్నార ఒక విద్యార్థి విద్యాభివృద్ధి చెందాలంటే ఒకవైపు తల్లితండ్రులు మరోవైపు ఉపాధ్యాయులు కలిసి విద్యార్థి ఉన్నతమైన లక్ష్యాన్ని సాధించే విధంగా కృషి చేయాలన్నారు... VO%,పిల్లల తల్లితండ్రులు, పూరి పెద్దమనుషుల సమక్షంలో పిల్లలకు పాఠ్యపుస్తకాలను బట్టలను పంపిణీ చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో V భద్రమ్మ గారు మరియు ఊరిలో ఉన్న జనాలందరూ పెద్ద ఎత్తున తరలి వచ్చారు. పిల్లలు బడికి పెద్దలు పనికి FROM వాంకుడోత్ గోపీనాథ్ SGT Teacher (డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత MPPS PATIMEEDIGUDEM (ఒక్కరు మారినా చాలు ఫౌండేషన్ వ్యవస్థాపకులు )

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

**-: ఎంపీపీ నూతి రమేష్ రాజ్.**

**వలిగొండ ప్రజా స్వేచ్ఛ యాదాద్రి**
శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ హై స్కూల్ వలిగొండలో బుధవారం రోజున ఎంపీపీ నూతి రమేష్ రాజు ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ స్కూల్ యూనిఫామ్ లు అందజేసి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యను అభ్యసించ వచ్చునని ప్రైవేట్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల వసతులు ఉన్నాయి మంచి అనుబగ్యులైన ఉపాధ్యాయు లచే విద్య బోధన ఉంటుందని మండల ప్రజా పరిషత్ చైర్మన్ నూతి రమేష్ రాజు అన్నారు మరియు పాఠశాలను మామిడితో తోరణాలతో అందంగా అలంకరించి గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో మండలంలోని గ్రామాలలో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి వలిగొండ ప్రధానోపాధ్యాయులు సుంకోజు భాస్కర్ వారితో



మాట్లాడుతు ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందిస్తామని, డిజిటల్ బోర్డులు ఉపయోగించి విద్యార్థులకు అర్థమయ్యే విధంగా ఆంగ్ల మధ్యమంలో బోధిస్తామన్నారు. పాఠశాలలోని విద్యార్థులు వివిధ క్రీడల్లో రాష్ట్రస్థాయిలో ఎంపిక అయ్యారని, దాతల సహకారంతో కంప్యూటర్ విద్యను అందిస్తున్నామన్నారు. బాగా చదివే విద్యార్థులకు దాతల ద్వారా నగదు ప్రోత్సాహాలు అందిస్తూ నోట్ బుక్స్, పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు మరియు నాణ్యమైన మధ్యాహ్నం భోజనం అందిస్తున్నామని అన్నారు. ఇలా అన్నీ సౌకర్యాలు ఉన్న ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి వైసీపీ బాతరాజు ఉమా బాల్ నరసింహ ఎంపీటీసీ పల్సంరమేష్ గౌడ్ ఏపిఎం జానీ విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు

## నేటి యువత పుస్తక పఠనంతో జ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

**-సీపీఎం, సిఐటియు మండల కార్యదర్శులు ఎండీ యాకూబ్, జమ్ముల శ్రీనివాస్**
**-పుస్తక ప్రదర్శన ఎగ్జిబిషన్ ను సందర్శించిన సిపిఎం మండల కమిటీ**

**తొర్రూరు ప్రజా స్వేచ్ఛ**
నేటి యువత ఎక్కువగా చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా ఓ మంచి పుస్తకాన్ని కొనుక్కొని పుస్తక పఠనంతో జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని తొర్రూరు సీపీఎం మండల కార్యదర్శి ఎండీ యాకూబ్, సిఐటియు తొర్రూరు మండల కార్యదర్శి జమ్ముల శ్రీనివాస్ లు అన్నారు. బుధవారం స్థానిక పట్టణ కేంద్రంలోని అన్నారం రోడ్డులో మహిళ సమాఖ్య మండల కేంద్రం ఆవరణంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శన ఎగ్జిబిషన్ ను సిపిఎం మండల కమిటీ సందర్శించారు. ఈ సందర్భంగా ఎండీ యాకూబ్,



జమ్ముల శ్రీనివాస్ లు కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా సహాయ కార్యదర్శి డోనుక దర్గయ్య తో కలసి మాట్లాడుతూ నేటి యువత ఎక్కువగా సినిమాలు మొబైల్స్ వల్ల చెడు అలవాట్లకు ఆకర్షితులవుతున్నారని... యువత చెడు అలవాట్లకు ఆకర్షితులు కాకుండా ఆనాడు ఓ కవి చెప్పిన మాట చినిగిన చొక్కా అయినా వేసుకో కానీ ఓ మంచి పుస్తకం కొనుక్కొని జ్ఞానాన్ని పెంపొందించుకోవాలనె సామెతను అనుసరిస్తూ పుస్తక పఠనంతో చెడు వ్యసనాలను దూరం చేసుకోవచ్చని అంతేకాకుండా మంచి పుస్తకాలు చదవడం వల్ల జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు అని అన్నారు. తొర్రూరులో ఏర్పాటుచేసిన పుస్తక ప్రదర్శన ఎగ్జిబిషన్ మరో ఐదు రోజులు కొనసాగుతుందని ఈ ఎగ్జిబిషన్ ను తొర్రూరు డివిజన్ పరిసర ప్రాంతాల ప్రజలు వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ ఎగ్జిబిషన్ సందర్శన కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య, రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి పున్న%శీ% సారయ్య, సిపిఎం నాయకులు కొమ్మనబోయిన తిరుపతి, కెవిపిఎస్ సభ్యులు డి సోమలింగం, పుస్తక ప్రదర్శన ఎగ్జిబిషన్ తొర్రూరు ఇంచార్జ్ అఖిల్ సందర్శకులు తదితరులు పాల్గొన్నారు.

# బాల కార్మికుల చట్టాలపై అందరు అవగాహన కలిగి ఉండాలి

**-తొర్రూరు న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జడ్జి మట్ట సరిత**
**-ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు**



**తొర్రూరు ప్రజా స్వేచ్ఛ**
బాల కార్మికుల చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తొర్రూరు న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, న్యాయమూర్తి మట్ట సరిత అన్నారు. బుధవారం ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా తొర్రూరు డివిజన్ కేంద్రంలోని లయన్స్ క్లబ్ భవనంలో న్యాయాసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత మాట్లాడుతూ ప్రజలందరూ బాల కార్మిక చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, తల్లిదండ్రులు 14 సం. లోపు పిల్లలను పనికి పంపరాదనీ, షాపు యజమానులు కూడా వారిని పనిలో చేర్చుకోవద్దని అలా జరిగితే చట్టపరమైన చర్యలు ఉంటాయని సూచించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కలువకొలను ప్రవీణ్ రాజు, జనరల్ సెక్రటరీ ఘనపురం రామకృష్ణ, చిల్డ్రన్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ డాక్టర్ సుంకరనేని నాగవాణి, లేబర్ ఆఫీసర్ వినోద్ కుమార్, స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్.ఐ) కూచిపూడి జగదీష్, సిడిపిఓ ఇందిరమ్మ, న్యాయవాదులు బండపల్లి వెంకన్న, బొర్రా కుమార్, కోర్టు కానిస్టేబుల్ సతీష్, పోలీసు, కోర్టు సిబ్బంది, మండలంలోని ఆర్ఎంపి, పిఎంపి వైద్యులు, బైక్ మెకానిక్ వర్కర్స్ యూనియన్ సభ్యులు, పట్టణంలోని వ్యాపారస్తులు, చైల్డ్ వెల్ఫేర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ శాఖలు స్వచ్ఛంద సంస్థలు కృషి చేయాలి

**భువనగిరి ప్రజా స్వేచ్ఛ**
యాదాద్రి భువనగిరి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.జయరాజు సూచనలు, సలహాల మేరకు, సంస్థ కార్యదర్శి, ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి వి.మాధవిలత ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమములో న్యాయమూర్తి మాట్లాడుతు బాలలకు రాజ్యాంగములో పొందుపర్చిన హక్కులను అమలుపర్చుటములో ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సేవా సంస్థలు కృషి చేయాలని ముఖ్యంగా కార్మిక శాఖ తగిన చర్యలు తీసుకొని బాల కార్మికులను గుర్తించి తగిన సమాచారాన్ని పోలీసు వారికి అందచేయాలని, బాల సంరక్షణ శాఖ, జిల్లా సంక్షేమ శాఖతో సమన్వయ పరుచుకొని బాల కార్మికులు లేని జిల్లాగా పేరు తేవాలని, జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ ఏర్పాటు చేసిన చైల్డ్ ఫ్రెండ్లీ లీగల్ సర్వీసెస్ పథకంలోని అధికారాల ప్రకారం మానిటర్ చేసి న్యాయ సేవ సంస్థ తక్షణ చర్యలు చేపట్టవచ్చని తెలిపారు. జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల నుండి ఉపాధి కోసం వచ్చిన వారి సమాచారం సంక్షేమ శాఖకు ఇచ్చే



విదంగా వివిధ పరిశ్రమల యజమానులకు సూచించామని కాని తగిన సమాచారం అందటం లేదని, దీనిపై తగిన అవగాహన సదస్సులు వలస వచ్చిన వారికి, పరిశ్రమల యజమానులకు ఇచ్చే విదంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్ శ్రీఅయ్యం పాఠశాలలకు రానివారిని గుర్తించి, రిసోర్స్ పర్సన్ ద్వారా చర్యలు తీసుకొని అట్టి బాలలు పాఠశాలలో చేరేవిదంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సహాయ కార్మిక శాఖ అధికారి మొయినుద్దీన్ మాట్లాడుతు ఆపరేషన్ ముస్కాన్ ద్వారా బాల కార్మికులను గుర్తించి కేసులు రిజిస్టర్ చేస్తున్నట్లు, ఇంకా తనిఖీలు నిర్వహించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్యానల్ న్యాయవాదులు న్యాయసేవ సంస్థకు తగిన న్యాయ సహాయం, సలహాలు అందచేస్తున్నట్లు న్యాయవాదుల సంఘం అధ్యక్షులు బి.హరినాథ్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ న్యాయవాదులు ఎస్.జైపాల్, జి.శంకర్ తెలిపారు. జిల్లా బాలల సంక్షేమ అధికారి సైదులు తమ శాఖ ద్వారా తగిన విదంగా తనిఖీలు చేస్తున్నామని, బాల కార్మికులను గుర్తించి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. స్కోప్ ఎన్. జి. ఒ అధ్యక్షులు బండి సాయన్న, హెచ్. ఆర్. సి ఆర్. టి. ఐ శ్యామ్, సి ఆర్. పి. ఎఫ్ సభ్యులు శివరాజు, రాంబాయి, కొడారి వెంకటేష్ బాలకార్మిక నిర్మూలనకు, బాలల హక్కుల సంరక్షణకు కృషి చేస్తున్నట్లు మరియు బాలల ట్రాకింగ్ విధానాన్ని అమలు పర్చాలని తెలిపారు. కిరాణ, వాణిజ్య వర్తక, క్లాత్ మర్చంట్స్ సంఘ అధ్యక్షులు, సభ్యులు కార్యాక్రమములో పాల్గొని సభాముఖంగా షాపులలో బాలలు ఎవ్వరు షాపులలో పని చేయట్లేదని, ప్రతీ షాపు ముందు బాల కార్మికులు లేరని బోర్డు కుడా ఏర్పాటు చేస్తామని తెలిపారు.

# సంబరాలు జరుపుకున్న తెలుగుదేశం పార్టీ శ్రేణులు

**-ఆలేరు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం**



**ఆలేరు ప్రజా స్వేచ్ఛ**
ఆలేరు మండల కేంద్రంలో రైల్వే గేట్ చౌరస్తా దగ్గర తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలుపుతూ తెలుగుదేశం పార్టీ ఆలేరు నియోజకవర్గం కోఆర్డినేటర్ రేగు బాల నర్సయ్య నాయకత్వంలో కేక్ కట్ చేసి బాణసంచాలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. రేగు బాల నరసయ్య మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు స్వీకరించినందుకు నారా చంద్రబాబు నాయుడు వారికి కృతజ్ఞతలు అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు మార్పు కోసమే తెలుగుదేశం పార్టీని స్వాగతించాలని గత ప్రభుత్వంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి లేక చేయకపోయారని అన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ పాలనలో ఆంధ్రప్రదేశ్ కు తెలంగాణ రాష్ట్రానికి కూడా అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఆలేరు మండల అధ్యక్షుడు మల్ రెడ్డి సామ్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు రాచర్ల నరసింహులు, తెలుగుదేశం పార్టీ మోటకొండూరు మండల అధ్యక్షుడు అనంతుల నర్సిరెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గడ్డం అంజయ్య గౌడ్, తెలుగుదేశం పార్టీ యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షుడు మచ్చ నరసింహా గౌడ్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చిత్తర్ల శ్రీనివాస్ గౌడ్, ముక్కెర్ల శ్రీశైలం యాదవ్, సజ్జ శేషగిరిరావు, తుర్కపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గుండు భాస్కర్, యాదగిరిగుట్ట పట్టణ కార్యదర్శి కళ్లెం బాబురావు గౌడ్, తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ కొల్లూరు అధ్యక్షుడు కొంతం సిద్ధార్థ గౌడ్, బొట్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లింగాల లో ప్రపంచ బాల కార్మికుల వ్యతిరేక దినోత్సవం

**నాగర్ కర్నూల్ ప్రజా స్వేచ్ఛ**
లింగాల మండలము లో ప్రపంచ బాల కార్మికుల వ్యతిరేక దినోత్సవం, ఘనంగా నిర్వహించడం జరిగింది. కైలాస్ సత్యార్థి చిల్డ్రన్స్ ఫౌండేషన్ సౌన్యంతో కోనేర్ సంస్థ ఆధ్వర్యంలో బుదవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశం లో జిల్లా లేబర్ ఆఫీసర్ శేఫియోధిన్ పాల్గొని మాట్లాడుతూ 18 సం, రాల లోపు పిల్లలకు కిరాణం, ధాభా హెూటల్ లలో, పశువులు, మేకల కాయుటకు, ఇంట్లో పనికి ఎవరు కూడా పిల్లల ను వెట్టి చాకిరి చేపించే వారిని గుర్తించాలని సూచించారు. తమ దుస్టికి వస్తె




కచ్చితంగా కేసులు నమోదు చేస్తామని వారు అన్నారు. డి సి పి ఓ కార్యలయం అధికారి వేణుగోపాల్ మాట్లడుతూ బడి ఈడు కలిగిన ప్రతి బాల బాలికలను చదువు కోసం ఎన్నో హాస్టల్ కు ప్రభుత్వము నెలకొల్పింది. ప్రతి ఒక్కరు బడి బయట ఉండకుండా పాటశాల లో చదువు కొనుటకు కృషి చేయాలనీ కోరారు. ప్రవేట్ పాటశాల కన్నా ప్రభుత్వ పాటశాల లో చదువు కున్న ప్రతి ఒక్కరు. ఉత్తీర్ణత సాధిస్తున్నారని వారు అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.శేఖర్, కోనేర్ సంస్థ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ ఆంజనేయులు, శ్రీనివాసులు, జాకీర్ హుస్సేన్, చైల్డ్ లైన్ ప్రమీల, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ కౌన్సిలర్ మల్లేష్, ఉపాద్యాయ బృందము, అరవింద్, వెంకటరాజు, పురుషోత్తమ్, పర్శరాములు, సుందరయ పీ డీ స్వరూప, చంప్లి, శ్రీను నాయక్, శ్రీనివాసులు, నిరంజన్, తది తరులు పాల్గొన్నారు.

# పాఠ్యపుస్తకాలు స్కూల్ యూనిఫామ్ పంపిణీ చేస్తున్న చండూరు జెడ్పిటిసి కర్నాటి



**గట్టుప్పల్ ప్రజా స్వేచ్ఛ**
వేసవి సెలవులు ముగించుకొని స్కూలు తిరిగి ఓపెన్ జరిగిన సందర్భంగా ఘట్టుప్పల మండల కేంద్రంలోని స్కూల్ విద్యార్థులకు చండూరు జడ్పిటిసి కర్నాటి వెంకటేశం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు స్కూల్ యూనిఫామ్ పంపిణీ చేసి ప్రభుత్వం విద్యార్థుల కోసం ప్రవేశపెట్టిన ప్రతి పథకాన్ని ప్రతి ఒక విద్యార్థి సద్వినియోగపరచుకొని ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని మంచి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఇప్పుడున్న ఈ సమాజంలో చదివే ఆయుధమని ప్రతి విద్యార్థి ప్రభుత్వం ఇస్తున్న పాఠ్యపుస్తకాలను స్కూల్ యూనిఫామ్ ను ఉచితంగా చెబుతున్న చదువును వినియోగించుకొని మంచి జ్ఞానాన్ని సంపాదించుకొని ఉన్నత స్థాయి ఉద్యోగాలను సంపాదించాలని విద్యార్థులకు సూచించారు సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంజి యాదయ్య ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య

**-మర్రిగూడ ఎంపీపీ గండికోట రాజమణి హరికృష్ణ**
**-ఉచిత పుస్తకాలు, నోట్ బుక్కులు, దుస్తుల పంపిణీ**





**మర్రిగూడ ప్రజా స్వేచ్ఛ**
మర్రిగూడ మండలంలోని హైస్కూల్లో బుధవారం విద్యార్థి విద్యార్థులకు ఉచిత పుస్తకాలు, దుస్తులు పంపిణీ కార్యక్రమం జరిగింది, దీనికి ముఖ్యఅతిథిగా మర్రిగూడ ఎంపీపీ గండికోట రాజమణి హరికృష్ణ పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య అందుతుందని, స్వచ్ఛమైన వాతావరణంలో విశాలమైన తరగతి గదులలో స్వేచ్ఛతో కూడిన విద్యాబోధన జరుగుతుందని విద్యార్థుల కు జావా, మధ్యాహ్న భోజనం సదుపాయం ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు, మర్రిగూడ మండల వ్యాప్తంగా 31 పాఠశాలలో 2022 మంది విద్యార్థులకు ఉచిత పుస్తకాలు, నోట్ బుక్కులు, యూనిఫామ్ లు పంపిణీ చేయబడతాయి, కార్యక్రమంలో ఎంఈఓ గురువరావు, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ ఫర్జానా, ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, వెంకట్ రెడ్డి, సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బెస్ట్ అవైలబుల్ స్కిం అడ్మిషన్లు



**వికారాబాద్ ప్రజా స్వేచ్ఛ**
గిరిజన విద్యార్థిని/విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందిచుంటకు బెస్ట్ అవైలబుల్ స్కూల్ 2024-25 పథకం ద్వారా 3వ, 5వ మరియు 8వ తరగతులలో అడ్మిషన్ కొరకు (60) మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. (36) మంది సీట్లకు గాను ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా సహాయ కలెక్టర్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఎన్.మల్లేశం, అదేవిదంగా ఏ.ఓ. కే.భువనేశ్వరి దేవి, జూనియర్ అసిస్టెంట్ ఏ.విజయ్ కుమార్, వి.హరి కృష్ణ పాల్గొనడం జరిగింది. దీనిలో భాగంగా (36) సీట్లకు గాను ఈ క్రింది విద్యార్థులను ఎంపిక చేయడం జరిగింది. ఎంపిక అయిన విద్యార్థులు : 1). 3 వ తరగతి-బాలికలు - ST లంబాడ - 05 2). 3 వ తరగతి-బాలికలు - ST చెంచు - 0 3). 3 వ తరగతి -బాలురు - ST లంబాడ - 11 4). 5 వ తరగతి -బాలికలు -ST లంబాడ- 02 5). 5 వ తరగతి -బాలిక - ST చెంచు - 0 6). 5 వ తరగతి -బాలురు - STలంబాడ - 10 7).

Printed, published and Owned by Tarigoppula Mahender, Printers Karshak Art Printers,Hyderabad
and Published by office 2-6-376, Jaipuri Colony, Nagole Village, Uppal Mandal, District Ranga Reddy,Post GSI, 500068-Telangana
RNI No. APTEL/2012/46853. E Mail. ID: prajaswecha@gmail.com, Web Site, www.prajaswecha.com cell 9381910611,7989289492